ల్చు తురతఁ బాపినాకతివి లాపమొనర్చెడు నిష్కుటానిల । ప్ర
తతులె సౌమ్యతన్విడిచి ప్రాణముల న్హరియించెదుం జెలీ.

అ॥ ఇందొక నాయిక తనప్రియుండొక యక్కఱతో పర
దేశయాత్ర సేయ సమకట్టు టెఱింగి మనంబునందు మిగులఁ
జింతించి తనచెలికత్తియతో నాయకుఁ డెడబాయైనచో భవి
ష్యత్కాలంబునఁ దనకుం గలుగఁబోవు దురవస్థలం గూర్చి
ముందర వచించిన చందంబునుడువఁబడియె. (౮)

శ్లో॥ నవకిసలయతల్పం కల్పితం తాపశాంత్యై
కరసరసిజసంగాత్కేవలం మ్లాపయంత్యాః ।
కుసుమశరకృశానుప్రాపితాంగారతాయా
శ్శివశివపరితాపం కోవదేత్కోమలాంగ్యాః ॥

చ॥ నవముగఁ దాపశాంతికినొనర్చినపల్లవశయ్యమీఁదఁ గే ।
ల్గవఁగదియించిదానినతి గాఢముగాఁగమలించుచున్ననో । భ
వశిఖిఁ గ్రాఁగినిప్పయిన భామినిభూరిశరీరతాపమున్ । శివశివ
యెవ్వఁడిట్టిదని చెప్పఁగ నేర్చును ముజ్జగంబులన్.

చ॥ వదనముమూర్కొనన్విధునివన్నియబింబముడాలుము
ద్రిడు। స్వేదవిజనులుస్పృశించునళినీముకుళోజ్వలభావిశేషముల్ ।
గుదురుగఁగేలుపట్టికొని కోకనదప్రభయాడుచుండునీ । సుదతి
కిఁబాదసేవనము సొంపుగఁజేయుఁబ్రవాళకాంతియుల్ ॥

అ॥ ఇందొక యొలజవ్వనియగు కామిని మేనిచక్కఁద
నంబునుఁగని దానిపై మెండగు వలపు సందడింపఁగాఁ దన
మోహంబును మనంబుననిలుపఁజాలక యొకసరసుఁడు నిజస
ఖునితో చమత్కారంబుగఁ దానిసొబగును వర్ణించిచెప్పిన
విధంబు పలుకంబడియె. (౧౮)

శ్లో॥ దూతిత్వయాకృతమహోనిఖిలంమదుక్తం
నత్వాదృశీపరహితప్రవణాస్తిలోకే ।
శ్రాంతాసిహంతమృదుళాంగిగతామదర్థం
సిధ్యంతికుత్రసుకృతానివినాశ్రమేణ ॥

ఉ॥ చెప్పినకార్యమంతయును జేసితిదూతిరొ లేదు ధాత్రి
లో । మెప్పుగలాతివారలకు మేలొనరింపఁగనీసమానసీ । వి

ఆస్తేమ్లానమిహోత్పలంనవమపి స్యాచ్చేత్పురోనేత్రయో
స్తస్యాశ్శ్రీరవలోక్యతేయదితటిద్వల్లీవివర్ణైవసా॥

చ॥ వనితయొకింతపాడిన విపంచిరనంబు వినంగఠోరమై।
చనునిసుమంత నవ్వు నెడఁ జంద్రిక యున్నలినంబ వైతగున్।
గనుఁగవమ్రోల గ్రొందొగయుఁ గ్లాంతినిజెందిన జాడదోఁ
చుఁచ। త్తనురుచిఁజూచుచో మెఱుపు తద్దవివర్ణమయ్యెక
నంబడున్.

అ॥ ఇందొక కాముకుం డొకానొక సుందరింజూచి దాని పై మోహవిభ్రాంతికలవాఁడై దానిరూపవిలాస కళావైశద్యంబులను తనప్రియసఖునితో నుడివిన విధంబు వర్ణింపంబడియె. (౨౧)

శ్లో॥ సత్యంతద్వదనేచధామమమహార్ణ రాగస్త్వదీయా[illegible]
త్వంప్రాప్తోసివిభాతఏవసదనంమాంద్రష్టుకామోయతః।
రాగంకించబిభర్షినాథహృదయేకాశ్మీరపత్రోదితం

